# ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- ఎస్పీ అపూర్వరావు
- టేల్‌పాండ్ చెక్‌పోస్ట్ పరిశీలన


టేల్‌పాండ్ చెక్‌పోస్ట్ వద్ద రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ అపూర్వరావు

అడవిదేవులపల్లి, అక్టోబర్ 18 : మండలానికి చేరువలో ఆంధ్రా- తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఉన్న టేల్‌పాండ్ చెక్‌పోస్ట్‌ను బుధవారం ఎస్పీ అపూర్వరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున తనిఖీలను ముమ్మరం చేసి ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపాలన్నారు. అలాగే ఆధారాలు లేని అధిక నగదు లభిస్తే సీజ్ చేయాలని చెప్పారు. ఆమె వెంట డీఎస్పీ వెంకటగిరి, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ హరిబాబు ఉన్నారు.

# బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరుగనీయం

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్‌మాదిగ

బొడ్రాయిబజార్, అక్టోబర్ 18 : అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాట తప్పిందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్‌మాదిగ అన్నారు. ఇప్పటికైనా వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని లేకపోతే ఆ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరుగనీయమని హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలో నవంబర్ 5న జరిగే మాదిగల యుద్ధ భేరి సన్నాహక ర్యాలీని నిర్వహించి అనంతరం కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పల్లేటి లక్ష్మణ్, బొజ్జ పరశురామ్, కనుక జానయ్య, వెంకటేశ్, శ్రావణ్, ఈదయ్య, సైదులు, నాగరాజు, రోహిత్, మంజునాథ్, చింటూ, ప్రేమ్‌కుమార్, యశ్వంత్ పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

**CHANGE OF NAME**

★I, SABIA JABEEN MOHAMMED (Old Name), R/o. H.No. 5-10-292, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Name as SABIHA JABEEN (New Name), W/o. Mohammed Manzoor Hussain.
NT-320702

★I, SABIA JABEEN (Old Name), R/o. H.No. 5-10-292, Manyamchalka, Nalgonda Town Dist., TS. Changed My Name as SABIHA JABEEN (New Name), W/o. Mohammed Manzoor Hussain.
NT-320702

★I, GHOUSIYA BEGUM (Old Name), R/o. H.No. 5-11-216, Shanthi Nagar, Nalgonda Town Dist., TS. Changed My Name as GHOUSIA BEGUM (New Name), W/o. Syed Galib Pasha.
NT-320702

★I, GHALIB PASHA (Old Name), R/o. H.No. 5-11-216, Shanthi Nagar, Nalgonda Town Dist., TS. Changed My Name as SYED GALIB PASHA (New Name), S/o. Syed Sharfuddin.
NT-320702

★I, SADIQUA BEGUM (Old Name), R/o. H.No. 5-9-237, Hyderkhan Guda, Near Osmania Masjid, Nalgonda Town Dist., TS. Changed My Name as MOHAMMED SADIQA BEGUM (New Name), W/o. Mohammed Najmuddin.
NT-320702

**షాపు అమ్మబడును**

ప్రకాశంబజార్‌లో బోయ్స్& మెన్స్‌వేర్ అతి తక్కువ ధరలో అమ్మబడును . గ్లాస్ ఫర్నిచర్, గ్లాస్‌కౌంటర్స్, 2ACలు,CC Cameras, పార్టీషన్,ఇన్వర్టర్, కలవు.నల్లగొండ.9247272429
NLG-323440

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059


# మరింత అభివృద్ధికి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించండి

- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- ప్రత్యేక నిధులతో అభివృద్ధి
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- రాష్ట్రం ఏర్పడక ముందు.. నేటి పరిస్థితిని బేరీజు వేయాలని విజ్ఞప్తి


నూనావత్‌తండాలో గ్రామస్తులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 18 : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూడాలని.. మరింత అభివృద్ధికి ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. దామరచర్ల మండలంలో ఎమ్మెల్యే రెండో రోజు ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. బుధవారం కేశవాపురం, రామోజీతండా, దనియాలబండతండా , మాన్‌తండా, నూనావత్‌తండా, ఎల్‌బీ తండా, సాత్‌తండా, మంగల్‌దుబ్బతండా, లావూరితండా, తెట్టెకుంట, జైత్రాంతండా, బొత్తలపాలెం, వీర్లపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గిరిజన తండాల పరిస్థితి, రాష్ట్రం ఏర్పడ్డాక పరిస్థితిని పరిశీలించి బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటేసి ముచ్చటగా మూడోసారి రాష్ట్ర పాలన చేపట్టేలా చూడాలని కోరారు. రాష్ట్ర సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తొలినాళ్ల నుంచే గిరిజన తండాల బాగోగులుపై అధికారులు, నాయకులతో ఆరా తీస్తూ వాటి అభివృద్ధిపై చర్చించినట్లు చెప్పారు. గిరిజన తండాలు స్వాతంత్ర్య గ్రామ పంచాయతీలుగా ఏర్పడితే బాగుబడతాయని ఆశించిన సీఎం 500 జనాభా దాటిన ప్రతి గిరిజన తండాను గ్రామ పంచాయతీగా మార్చినట్లు వివరించారు.

## అభివృద్ధి పథంలో..

కేశవాపురం, రామోజీతండా, ఎల్‌బీ తండా, సాత్‌తండా, మంగల్‌దుబ్బతండా, లావూడితండా, తెట్టెకుంట, జైత్రాంతండా నాగార్జున సాగర్ ఎడమ కాల్వ వజీరాబాద్ మేజరు కింద టెయిలెండ్ భూములు. ఉమ్మడి రాష్ట్రంలో ఏనాడు సక్రమంగా సాగునీరు అందేది కాదని ఎమ్మెల్యే అన్నారు. సాగునీటి సమస్య చెప్పగానే రైతుల భాధలు తెలిసిన సీఎం కేసీఆర్ మూసీ నదిపై చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో పాటు రూ.100 కోట్లతో లిఫ్ట్‌ల నిర్మాణం చేపట్టినట్లు అవి పూర్తయితే సాగర్ కాల్వ నీటితో పనే లేదని, ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కానున్నట్లు చెప్పారు. నూతంగా ఏర్పడిన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిందన్నారు. తండాలను కలుపుతు తారు రోడ్లు, తండాల్లోని అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా చేసినట్లు తెలిపారు. తండాల్లో వంద శాతం మరుగుదొడ్లు, సీసీ రోడ్లు, పల్లె పకృతి వనాలు, డంపింగ్ యార్డులు, ప్రతి తండా గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇవన్నీ ఈ పది సంవత్సరాల్లో బీఆర్‌ఎస్ పాలనలో జరిగినవి కాదా అని ప్రశ్నించారు. కారు గుర్తుకే ఓటు వేసి మరింత అభివృద్ధిని కాంక్షించాలని కోరారు.


రామోజీతండాలో బీఆర్‌ఎస్ ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

## తండాల అభివృద్ధికి రూ.97.7 కోట్లు..

కేశవాపురం, రామోజీతండా, లావూడి బిక్యాతండాల అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం రూ.97.7 కోట్లు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కేశవాపురంలో పలు అభివృద్ధి పనుల కోసం రూ.80.30 కోట్లు, లావూడి బిక్యాతండాల అభివృద్ధికి రూ.2.70 కోట్లు, నూనావత్‌తండా అభివృద్ధికి రూ.4.22 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

## పవర్ ప్లాంట్‌తో వీర్లపాలేనికి మేలు..

4 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్మాణం సాగుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల వీర్లపాలెం గ్రామానికి మేలు జరుగుతుందన్నారు. గ్రామ రైతుల భూములు ప్లాంట్ కింద పోగా గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంత నష్ట పరిహారం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. మిగిలిన భూములకు సాగునీరు అందించే విధంగా లిఫ్ట్‌లను చేపట్టినట్లు చెప్పారు. లిఫ్ట్ పూర్తయితే రైతుల దశ మారుతుందన్నారు. పవర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. వీర్లపాలెం గ్రామంలో యాదవులకు గొర్రెల యూనిట్లు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బొత్తలపాలెం గ్రామాభివృద్ధికి నిధులు హెచ్చించినట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి, ఈ అభివృద్ధి కొనసాగేలా మరోసారి కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ రాష్ట్ర పాలన చేపట్టే అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మిర్యాలగూడ మార్కెట్ చైర్మన్ బైరం సంపత్‌కుమార్, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, ఎంపీపీ ధీరావత్ నందినీరవితేజ, వైస్ ఎంపీపీ కటకం సైదులురెడ్డి, జడ్పీటీసీ ఆంగోతు లలితాహతీరాంనాయక్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, పడిగపాటి కోటిరెడ్డి, డీలర్ కోటిరెడ్డి, సర్పంచ్ గుగులోతు సైదానాయక్, దస్లీ, శ్రీనునాయాక్, ఎంపీటీసీలు సీతారాములు, లింగానాయక్, శ్రీను, సాయన్న, శోభన్‌బాబు, మనోహర్ పాల్గొన్నారు.


కేఎల్‌ఎన్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

# కేఎల్‌ఎన్ కాలేజ్‌లో బతుకమ్మ సంబురాలు

మిర్యాలగూడటౌన్, అక్టోబర్ 18 : పట్టణంలోని స్థానిక కేఎల్‌ఎన్ జూనియర్ కళాశాలలో విద్యార్థినులు బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, హనుమంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, పీఎల్‌ఎన్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తాళ్లవీరప్పగూడెం వాసికి ఓయూ డాక్టరేట్

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 18 : దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన రాయికింది సతీశ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి అర్థశాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నాడు. వర్సిటీ ప్రొఫెసర్ బి.నారాయణ పర్యవేక్షణలో 'తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో వరి పంట ఉత్పత్తి వ్యాకోచతత్వం, ప్రతిఫలాలు' అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది.

# తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 18 : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని ఎస్ఐ నరేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే, రెచ్చగొట్టేలా, అవమానపరిచే విధంగా తప్పుడు ప్రచారం చేయడం, పుకార్లను సృష్టించడం, రాజకీయ పార్టీల, నాయకుల గురించిన విషయాలను సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేస్తే సంబంధిత వ్యక్తులపై, వాట్సాప్ అడ్మిన్లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.